'వేదిక' పేజీ కోసం సమకాలీన అంశాలపై వ్యాసాలను
ఈ చిరునామాకు పంపించండి. మీ వ్యాసం 700 పదాలకు మించకుండా ఉండాలి.
చిరునామా: 8-2-603, 1/7,8,9 కృష్ణాపురం, రోడ్ నం.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.
e-mail: editpage@ntnews.com

నమస్తే తెలంగాణ

చిహ్నాలతో చెలగాటం

జాతి సాంస్కృతిక, చారిత్రిక వారసత్వానికి ప్రతీకలుగా ప్రభుత్వ చిహ్నాలు రూపొందుతాయి. అందులో గత చరిత్ర ఆనవాళ్లు చోటుచేసుకుంటాయి. వీటిని ప్రభుత్వాలు మారినప్పుడల్లా మార్చరు. ప్రభుత్వాలు వస్తుంటాయి, పోతుంటాయి. కానీ రాజ్యం శాశ్వతం. అందుకే అసాధారణ పరిస్థితుల్లో తప్ప చిహ్నాల జోలికి వెళ్లరు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అందుకు భిన్నమైన మార్గంలో వెళ్తుండటం గమనార్హం. కేసీఆర్ మీదున్న కక్ష, కార్పణ్యమే అందుకు కారణమని చెప్పాలి. స్వరాష్ట్ర సాధకుడిగా కేసీఆర్ పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. పదేండ్ల పాలనలో తెలంగాణను అద్వితీయంగా అభివృద్ధి పరచి దేశానికే ఆదర్శంగా నిలిపి పాలనలోనూ తనదైన ముద్ర వేశారాయన. ఆ ముద్రను ఎలాగైనా చెరిపేయాలని తెగ ఉవ్విళ్లూరుతున్నారు సీఎం రేవంత్. అది సాధ్యం కాదని తనకు తెలుసు. అందుకే రాష్ట్ర చిహ్నం మీద పడ్డారు. కేసీఆర్ మీది అక్కసుతో కాళేశ్వరాన్ని గంగపాలు చేయాలని చూశారు. అది కుదరలేదు. చిహ్నం మార్చడం చేతిలో పని కదా అని ఆ వైపుగా అడుగులు వేస్తున్నారు. ఇంతకూ ప్రభుత్వ చిహ్నంపై ఆయనకున్న అభ్యంతరమేమిటి? అంటే 'రాజరికపు ఆనవాళ్లు' అనే సమాధానం వస్తున్నది. ఘనమైన మన చారిత్రక వారసత్వ సంపదను ఈ సాకుతో మరుగునపడేసేందుకు రేవంత్ సిద్ధమవుతున్నారు. ఇది ఎంతో ఆందోళన కలిగించే విషయం.

సంపద్వంతమైన తెలుగు గడ్డపై ఢిల్లీ సుల్తాన్ దండయాత్రను ఎదిరించి విజయం సాధించినందుకు గుర్తుగా కాకతీయులు నిర్మించిన శిలాతోరణాన్ని రాచరికపు గుర్తు అని అంటున్నారు. కుతుబ్‌షాహీల కాలంలో మహమ్మారి వల్ల పెద్దఎత్తున జనం మరణిస్తే నిర్మించిన స్మారకం చార్మినార్‌ను కూడా రాచరికపు ఆనవాలేనని కొట్టిపారేస్తున్నారు. వాటిని రాష్ట్ర గేయం నుంచి కూడా తొలగిస్తానని పంతం పూనారు. ఇవన్నీ జాతి జీవితంపై అవగాహన లేని మాటలు. వారసత్వంపై, సాంప్రదాయంపై ఏ మాత్రం గౌరవం లేని అవాకులు, చెవాకులు. ఇదివరకటి సర్కారు మీద అక్కసుతో వెళ్లగక్కుతున్న తలతిక్క తర్కం ఇది. ఈ తర్కాన్ని సాగలాగితే ఢిల్లీ సర్కారుకు ప్రతీకగా నిలిచే నాలుగు సింహాలూ రాజరికపు ముద్ర కిందికే వస్తాయి. మరి కేంద్ర నాయకత్వాన్ని ఒప్పించి దానినీ తప్పిస్తారా? ఆగస్టు 15న ఎర్రకోట మీద నుంచి ప్రధాని జాతినుద్దేశించి ప్రసంగిస్తారు. అదీ రాజరికపు చిహ్నమే కదా! ఈ సంప్రదాయాన్ని కూడా మార్చాలని కాంగ్రెస్ కోరుకుంటున్నదా?

రేవంత్ తిమ్మిని బమ్మిని చేసి చిన్నవయసులో సీఎం అయ్యారు. ఎంతో కొంత ఉరుకులాట ఉండాల్సిందే. బయట చాలా సమస్యలు పరిష్కారాల కోసం ఎదురు చూస్తున్నాయి. ఎన్నికల ముందు ఎడాపెడా ఇచ్చేసిన హామీల అమలు కోసం ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. వాటి అమలుకు అవసరమైన ఆర్థిక వనరులు సమకూర్చాల్సి ఉంది. హింసారాజకీయాలు పెట్రేగుతున్నాయి. ప్రతీకార దాడులు పెచ్చరిల్లుతున్నాయి. కీలకమైన ఐటీ రంగం ఒడుదొడుకులు ఎదుర్కొంటున్నది. రియల్ ఎస్టేట్ రంగం పడిపోతున్నది. ఇవన్నీ గాలికి వదిలేసి చిహ్నం, గేయం అంటూ చిందులు తొక్కుతున్నారు ముఖ్యమంత్రి రేవంత్. ఇదంతా గమనిస్తే తమ పాలన వైఫల్యాల మీద నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఇలాంటి పనిలేని పనులు ముందేసుకుంటున్నారా? అనే సందేహం కలుగకమానదు.

వాగ్గేయకారుడు అందెశ్రీ రాసిన జయజయహే గీతం తెలంగాణ ఉద్యమంలో బహుళ జనాదరణ పొందిన గీతాల్లో ఒకటి. ఈ పాట కాలక్రమంలో మార్పులకు గురి కావడమూ అందరికీ తెలిసిందే. కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ (ఇదివరకటి టీఆర్ఎస్) ఉద్యమ సభల్లో, ఎన్నికల ప్రచారాల్లో దీనికి ఎంతో ప్రాచుర్యం కల్పించింది. వచ్చే జూన్ 2 ఉత్సవాలపై తన ముద్ర వేయాలనే అత్యుత్సాహంతో సీఎం రేవంత్ హడావుడి చేస్తున్నారు. వివిధ కారణాల వల్ల ఈ అంశం వివాదాస్పదమవుతుండటం మనం చూస్తున్నాం. ప్రభుత్వ ముద్రలో వద్దన్న రాజముద్రలు రాష్ట్ర గేయంలో ఉండవచ్చా? అనే చర్చలూ ముందుకు వచ్చాయి. దీంతో జయజయహే గీతంలోనూ కాకతీయం, చార్మినార్ కత్తిరింపునకు గురవుతాయనే మాటలు వినిపిస్తున్నాయి. మన ఇరుగుపొరుగు రాష్ట్రాల్లోనూ సాంస్కృతిక ప్రతీకలు, చారిత్రక కట్టడాలు రాజ్య అధికారిక చిహ్నాల్లో కనిపిస్తాయి. ప్రభుత్వాలు మారినప్పుడల్లా వాటిని మార్చరు. కానీ, రాష్ట్ర ప్రభుత్వం తన దారి వేరని అంటున్నది. వాహనాలపై టీఎస్ అని ఉంటే దానిని టీజీగా మార్చారు. ఇప్పుడు రాజరిక ముద్రలు అనే నెపం మీద వారసత్వపు గుర్తులను ప్రభుత్వ చిహ్నాల నుంచి తొలగించే పనికి సర్కారు సిద్ధమవుతున్నది. త్యాగాలు, పోరాటాలు స్ఫురించేలా చిహ్నం, గేయం మారుస్తామని ఉద్యమంతో ఏ మాత్రం సంబంధం లేని సీఎం రేవంత్ చెప్పడం హాస్యాస్పదం.

కపట ప్రేమతో పాపాలను కడిగేసుకోలేరు

సమష్టి పోరాటం ద్వారానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని, ఇది ఏ ఒక్కరి త్యాగఫలం కాదని కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రాగం అందుకున్నది. దశాబ్ది ఉత్సవాల పేరిట తెలంగాణపై కపట ప్రేమను ఒలకబోస్తూ, ఆరు దశాబ్దాల పాటు తెలంగాణను సర్వనాశనం చేసిన చరిత్రను చెరిపేయాలని చూస్తున్నది. తెలంగాణ రాష్ట్రం సమష్టి పోరాటాల ద్వారానే సాధ్యమైందన్నది ఎంత వాస్తవమో, ఆ సమష్టి పోరాటంలో కాంగ్రెస్ పాత్ర గుండుసున్నా అనే విషయం కూడా అంతే పచ్చి నిజం. అసలు ఆరు దశాబ్దాల పాటు తెలంగాణకు అన్యాయం చేసిందే కాంగ్రెస్ పార్టీ. ప్రజలు దశబ్దాల పాటు పోరాడింది కాంగ్రెస్ పార్టీపైనే.

కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి కేసీఆర్ నాయకత్వంలో ప్రజలు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నారు. ఇది చరిత్ర. చెరిపేస్తే చెరగని సత్యం. తుడిచేస్తే మాసిపోని యదార్థం. తూతూ మంత్రంగా ఉత్సవాలు చేసి, చరిత్ర ఆనవాలు చెరిపేసి, చిహ్నాలు మార్చి తెలంగాణ పాటకు ఆంధ్ర రాగం జోడించి తామేదో తెలంగాణను ఉద్ధరించామని చెప్పుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఆరు దశాబ్దాల పాటు అన్యాయం చేసిన పాపాన్ని ఉత్సవాలు చేసి కడిగేసుకుందామనుకుంటున్నారు.

తన్నీరు హరీశ్ రావు
శాసనసభ్యులు, సిద్దిపేట

ఊరూరా వెలసిన అమరవీరుల స్థూపాలే కాంగ్రెస్ పాపాలకు నిలువెత్తు సాక్ష్యం. కాంగ్రెస్ ప్రభుత్వమే ఉద్యమకారులను చంపేసింది. వారిని స్మరించుకోవడానికే అమరవీరుల స్థూపాలను ప్రజలు పెట్టుకున్నారు. వాటికి కాంగ్రెస్ పార్టీ నివాళులర్పించడమంటే అర్థం ఏమిటి? హత్యచేసిన వాళ్లే దండేసి దండం పెట్టినట్టుంది.

జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు చేయాలని నిర్ణయించిన కాంగ్రెస్ పార్టీ వైఖరి హత్యచేసిన వాడే ఘనంగా శ్రద్ధాంజలి ఘటించినట్టు ఉన్నది. అసలు తెలంగాణ ఉద్యమం గురించి మాట్లాడే హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదు. తెలంగాణ ఆవిర్భావ వేడుకలు నిర్వహించే నైతికత కాంగ్రెస్‌కు అంతకన్నా లేదు. ఎందుకంటే కాంగ్రెస్ చరిత్ర అంతా తెలంగాణకు ద్రోహం చేయడంతోనే నిండిపోయింది.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి నేటివరకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రానికి చేసిన ద్రోహాల జాబితా చాంతాడంత ఉంది. అదంతా ప్రజల మనసుల్లో నిక్షిప్తమై ఉంది. కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు చేసిన దగా, మోసం, అన్యాయం అంతా ఇంతా కాదు. ప్రత్యేక రాష్ట్రంగా ఉన్న హైదరాబాద్‌ను ఇక్కడి ప్రజలు వద్దు అంటున్నా సరే, 1956లో బలవంతంగా ఆంధ్రతో కలిపింది నాటి కాంగ్రెస్ ప్రభుత్వమే. ఆంధ్రతో కలవక ముందు హైదరాబాద్ రాష్ట్రానిది మిగులు బడ్జెట్ కలిగిన బలమైన ఆర్థిక వ్యవస్థ. ఆంధ్ర రాష్ట్రానిది కనీసం ఉద్యోగులకు జీతాలు కూడా చెల్లించలేని దుర్భర పరిస్థితి. తెలంగాణ సంపదను ఆంధ్రకు దోచిపెట్టాలనే కుట్రతో మాత్రమే నాడు హైదరాబాద్, ఆంధ్ర రాష్ట్రాలను కలిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఏర్పాటుచేసింది కాంగ్రెస్ పార్టీ కాదా?

మొదటి ఎస్సార్సీ తెలంగాణను, ఆంధ్రను కలపవద్దని సూచించినా బలవంతపు పెళ్లి చేసింది కాంగ్రెస్ పార్టీ కాదా? భాషా ప్రయుక్త రాష్ట్రాలు అవసరం లేదని జస్టిస్ ధార్ కమిషన్ చేసిన సిఫారసులను కూడా పట్టించుకోకుండా తెలంగాణను ఆంధ్రతో కలిపింది కాంగ్రెస్ పార్టీయే. సమైక్య ఆంధ్రప్రదేశ్ ఏర్పాటును తెలంగాణ వాదులు వ్యతిరేకించినా, నాటి కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి మరీ అన్యాయం చేసింది. 1956 నుంచి 2014 వరకు ప్రతి సందర్భంలోనూ తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఆంధ్ర నాయకుల ప్రలోభాలకు, ప్రభావానికి గురై ఈ నేలకు అన్యాయం చేశారు.

ఆంధ్రతో కలిసిన తర్వాత తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతినవద్దని 1956లో పెద్ద మనుషుల ఒప్పందం జరిగింది, ఆ ఒప్పందంపై చేసిన సంతకాల సిరా తడి ఆరకముందే చేసుకున్న తీర్మానాలన్నిటినీ తుంగలో తొక్కింది కాంగ్రెస్ పార్టీయే. తెలంగాణకు ముఖ్యమంత్రి లేదా ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని పెద్ద మనుషుల ఒప్పందంలో స్పష్టంగా రాశారు. కానీ ముఖ్యమంత్రి పదవి తీసుకున్న ఆంధ్ర నాయకులు ఉప ముఖ్యమంత్రి పదవిని ఆరో వేలుతో పోల్చి అవసరం లేదన్నారు. తెలంగాణలోని ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో ప్రవేశాలు తెలంగాణ స్థానికులకే ఇవ్వాలన్న పెద్ద మనుషుల ఒప్పందం ఒక్కనాడు కూడా అమలు చేయకుండా అన్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీయే. నాగార్జునసాగర్ డ్యామ్ నిర్మాణ స్థలాన్ని మార్చి తెలంగాణకు కృష్ణా జలాలు రాకుండా అడ్డుకున్నది కాంగ్రెస్ పార్టీయే. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ వారికి ఉద్యోగాలు రాకుండా హైదరాబాద్‌లో ఎక్కువ ఉద్యోగాలు ఆంధ్ర ప్రాంతం వారికి దక్కేలా చట్టాలు చేసింది, జీవోలు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయే. తెలంగాణలోని ఉద్యోగాలన్నీ తెలంగాణ స్థానికులకే ఇవ్వాలనే 1919, 1949లో జారీచేసిన ముల్కీ నిబంధనలను తుంగలో తొక్కి అన్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీయే. 35వ ఆర్టికల్ ద్వారా ముల్కీ నిబంధనలకు రాజ్యాంగ రక్షణ ఉన్నప్పటికీ అధికారాన్ని అడ్డు పెట్టుకొని 1950లో రెసిడెంట్స్ అనే సర్క్యులర్ తెచ్చి, తెలంగాణ స్థానికులకు అన్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీయే. 1952లో హైదరాబాద్‌లో నాన్ ముల్కీ గో బ్యాక్ ఉద్యమం చేసిన విద్యార్థులపై సైన్యాన్ని ప్రయోగించి, 18 మందిని కాల్చిచంపింది కాంగ్రెస్ పార్టీయే. తెలంగాణ నుంచి వచ్చిన నిధులను తెలంగాణలోనే ఖర్చుచేయాలనే పెద్ద మనుషుల ఒప్పందాన్ని నీరు గార్చి, తెలంగాణ ఆదాయాన్ని ఇతర ప్రాంతాలకు తరలించింది కాంగ్రెస్ పార్టీయే. ప్రత్యేక తెలంగాణ కావాలని ఉద్యమించిన 369 మందిని 1969లో దారుణంగా కాల్చి చంపింది కాంగ్రెస్ పార్టీయే. తెలంగాణకు అనుకూలంగా మాట్లాడారని ముఖ్యమంత్రి పీఠం నుంచి పీవీ నర్సింహారావును అర్ధాంతరంగా దింపేసింది కాంగ్రెస్ పార్టీయే. 1969 నుంచి 2014 వరకు తెలంగాణ కోసం ఎవరు ఉద్యమించినా, ఎవరు రాజకీయ పార్టీ పెట్టినా దారుణంగా అణచివేసి, బెదిరించి, బలవంతంగా తమలో కలుపుకున్నది కాంగ్రెస్ పార్టీయే. జీవో నెంబర్ 36, జీవో నెంబర్ 610 ద్వారా స్థానికేతర ఉద్యోగుల స్థానంలో స్థానికులను నియమించాలన్న నిబంధనలు ఉల్లంఘించి తెలంగాణకు అన్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీయే. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు 1969లో తెలంగాణ ప్రయోజనాలు కాపాడతామంటూ అష్టసూత్ర పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకాన్ని కూడా నిర్వీర్యం చేసింది కాంగ్రెస్ పార్టీయే. 1973లో ఆరు సూత్రాల పథకం తెచ్చి, తెలంగాణకు అన్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీయే. తెలంగాణకు ప్రత్యేకంగా ప్రాంతీయ ఆర్థిక, అభివృద్ధి మండలి ఏర్పాటుచేయాలని కేంద్రం ఆదేశించినా, దాన్ని పట్టించుకోకుండా అన్యాయం చేసింది నాటి కాంగ్రెస్ ప్రభుత్వమే.

కృష్ణా, గోదావరి నదులు తెలంగాణ నుంచి పారుతున్నా, వాటిపై ప్రాజెక్టులు కట్టకుండా రైతులను అరిగోస పెట్టింది కాంగ్రెస్ పార్టీయే. ఉద్యోగాల విషయంలో, నిధుల వినియోగం విషయంలో, నదీ జలాల పంపకం విషయంలో సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణకు అన్యాయమే జరిగిందని ప్రభుత్వమే నియమించిన అనేక కమిటీలు, కమిషన్లు, కేంద్ర బృందాలు నివేదికలు ఇచ్చాయి. అయినా సరే ఏ ఒక్క నాడు కూడా అన్యాయాన్ని సవరించడానికి కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రయత్నం చేయలేదు.

ఆరు దశాబ్దాల పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏ ఒక్క తెలంగాణ ముఖ్యమంత్రిని కూడా పూర్తికాలం అధికారంలో ఉండనివ్వకుండా కుట్రలు చేసింది కాంగ్రెస్ పార్టీయే. కేసీఆర్ నాయకత్వంలో బలంగా ఉద్యమం నడుస్తున్నదనే అక్కసుతో టీఆర్ఎస్ పార్టీని చీల్చి, ఉద్యమాన్ని బలహీనం చేయాలని ప్రయత్నించింది కాంగ్రెస్ పార్టీయే.

ప్రత్యేక తెలంగాణ ఇస్తామని హామీ ఇచ్చి, 2004లో అధికారంలోకి వచ్చి పదేండ్లు జాప్యం చేసింది కాంగ్రెస్ పార్టీయే. యూపీఏ కామన్ మినిమమ్ ప్రోగాంలో తెలంగాణ ఏర్పాటును ప్రస్తావించారు. 2004లోనే రాష్ట్రపతి ద్వారా తెలంగాణ ఏర్పాటుచేస్తామని చెప్పించారు. కానీ, సమైక్యవాదుల ఒత్తిళ్లకు తలొగ్గి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును వెనక్కి నెట్టేశారు. 2004 నుంచి 2009 వరకు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయలేదు. 2009లో మళ్లీ అధికారంలోకి వచ్చినా ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుచేయకపోవడం వల్లనే 'కేసీఆర్ సచ్చుడో, తెలంగాణ వచ్చుడో' అనే తెగింపుతో టీఆర్ఎస్ అధ్యక్షుడు ఆమరణ నిరాహార దీక్ష చేశారు. రాష్ట్ర ప్రజలంతా ఏకోన్ముఖులై కేసీఆర్ వెంటనడిచి రాష్ట్రాన్ని స్థంభింపజేయడంతో తప్పని పరిస్థితిలో 2009, డిసెంబర్ 9న తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ ప్రకటన వచ్చింది. ఆ ప్రకటనలో కూడా కేంద్ర ప్రభుత్వం కేసీఆర్ పోరాటాన్ని ప్రస్థావించింది తప్ప తెలంగాణ కాంగ్రెస్ నాయకుల ప్రయత్నాన్ని ప్రస్తావించలేదు.

డిసెంబర్ 9న ప్రకటన చేసి కూడా తెలంగాణ ఏర్పాటులో తీవ్ర జాప్యం చేసి దగా చేసింది కాంగ్రెస్ పార్టీయే. ఇక కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇవ్వదు అనే నిరాశ నిస్పృహతో వందలాది మంది విద్యార్థులు, యువకులు ఆత్మహత్యలు చేసుకున్నారు. తమ చావుకు కాంగ్రెస్ తెలంగాణ మంత్రులు కారణమంటూ నాటి అమరవీరులు తమ వాంగ్మూలాల్లో స్పష్టంగా పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటుకోసం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పదవులకు రాజీనామా చేసి ప్రజలతో పాటు పోరాటంలో ఉన్నారు. కానీ, అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు సమైక్యవాదుల పంచన చేరి అధికారాన్ని అనుభవించారు. తెలంగాణ ఉద్యమకారులపై నాటి కాంగ్రెస్ ప్రభుత్వం అనేకసార్లు లాఠీలు ఝుళిపించింది. కాల్పులు జరిపింది. కేసులు పెట్టింది. ఉద్యమకారులను జైళ్లపాలు చేసింది. నాడు నిండు అసెంబ్లీలో తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వం, ఏం చేసుకుంటారో చేసుకోండి అని నాటి సీఎం కిరణ్‌కుమార్ రెడ్డి కరాఖండీగా చెప్పినా అదే తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ మంత్రులు మౌనంగా కూర్చున్నారు. తెలంగాణకు నిధులు ఎందుకు ఇవ్వరు అని ఒక్కరూ ప్రశ్నించలేదు.

చివరికి తెలంగాణ ప్రజలంతా సకలజనుల సమ్మె చేసి, దేశంలోని రాజకీయ పక్షాలన్నింటిని ఒప్పించి, కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నారు. ఇది తెలంగాణ ప్రజల పోరాట చరిత్ర. ఆరు దశాబ్దాల పాటు అడుగడుగునా అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీపై తిరుగుబాటు చేసి మరీ రాష్ట్రం సాధించుకున్న విజయ గాథ. ఈ మొత్తం చరిత్రలో కథానాయకులు తెలంగాణ ప్రజలైతే విలన్లు తెలంగాణ కాంగ్రెస్ నాయకులే. తెలంగాణ ప్రజల్లో చైతన్య స్ఫూర్తిని నింపి తెలంగాణ రాష్ట్ర కాంక్షను ఒక రాజకీయ శక్తిగా మరలిచింది ముమ్మాటికీ కేసీఆరే. గమ్యం ముద్దాడేవరకు వెనుకడుగు వేయకుండా తెలంగాణ ప్రజలకు ప్రాతినిధ్యం వహించింది బీఆర్ఎస్ పార్టీయే.

వాస్తవం ఇలా ఉంటే తిమ్మిని బమ్మి చేయాలని, నిజాలకు మసి బూసి మారేడు కాయగా మార్చాలని కాంగ్రెస్ నాయకులు ప్రయత్నిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును తమ ఘనతగా చెప్పుకొనే ప్రయత్నం చేస్తూ సుదీర్ఘ ప్రజా పోరాటాన్ని అవమానపరుస్తున్నారు. ఈ ప్రయత్నాలను తెలంగాణ ప్రజలు హర్షించరు. ఉత్సవాల నిర్వహణ పేరిట తెలంగాణ చారిత్రక నేపథ్యాన్ని, సాంస్కృతిక వైభవాన్ని కూడా మరుగున పడేసే కుంచిత నిర్ణయాలు కూడా జరుగుతున్నాయి. రాష్ట్ర చిహ్నంలో కాకతీయ తోరణాన్ని, చార్మినార్ చిహ్నాన్ని తొలగించాలనుకోవడం ముమ్మాటికీ తుగ్లక్ చర్యనే. కాకతీయ తోరణం, చార్మినార్ రాజరికపు గుర్తులైతే మరి భారత జాతీయ చిహ్నంగా పెట్టుకున్న నాలుగు సింహాలు, అశోకచక్రం దేనికి గుర్తో కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలి. ఏ దేశమైనా, ఏ రాష్ట్రమైనా చారిత్రక, సాంస్కృతిక, సామాజిక నేపథ్యాన్ని ప్రతిబింబించే విధంగానే చిహ్నాలు పెట్టుకుంటాయనే ఇంగితం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు లేకపోవడం దురదృష్టకరం.

ఒక పక్క ఉత్సవాల నిర్వహణ అంటూ సొంత డబ్బా కొట్టుకుంటున్న కాంగ్రెస్ నాయకులు తెలంగాణ కోసం కొట్లాడిన ఉద్యమకారులను అవమానిస్తూనే ఉన్నారు. 2023లో తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా కాంగ్రెస్ నేతృత్వంలోని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను మోసం చేస్తూనే ఉన్నది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఉద్యమకారులకు, అమర వీరుల కుటుంబాలకు అనేక హామీలు ఇచ్చింది. అమరవీరుల కుటుంబానికి నెలకు రూ.25 వేల పింఛన్ ఇస్తామన్నారు. ఉద్యమకారులందరికీ ప్రతీ నెలా గౌరవ పింఛన్ ఇస్తామన్నారు. ఉద్యమకారులందరికీ 250 గజాల చొప్పున ఇంటి స్థలం ఇస్తామన్నారు. ఉద్యమ కారులకు ఇచ్చిన ఈ మూడు ప్రధాన హామీలను నెరవేర్చాలని నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. అవి నేరవేర్చిన తర్వాతనే ఉత్సవాలు నిర్వహించాలని కోరుతున్నాను.

కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ నేలపై ప్రేమ లేదు. తెలంగాణ సమస్యలపై అవగాహన లేదు. తెలంగాణ ప్రజలపై మమకారం లేదు. తెలంగాణ అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదు. మొత్తంగా వీరికి తెలంగాణ సోయి లేదు. ఈ విషయం గడిచిన 75 ఏండ్లలో అనేక మార్లు రుజువైంది. తెలంగాణ విషయంలో కాంగ్రెస్ పార్టీ నిన్న, నేడు, రేపు కూడా విలనే. ఇది చరిత్ర చెప్పిన సత్యం. ఉత్తుత్తి మాటలు చెప్పి మొసలి కన్నీరు కార్చి, ఉత్సవాల పేరిట హడావుడి చేస్తే కాంగ్రెస్ చేసిన పాపాలు మాసిపోవనే విషయం గమనించాలి.

రాష్ట్ర చిహ్నంలో కాకతీయ తోరణాన్ని, చార్మినార్‌ను తొలగించాలనుకోవడం ముమ్మాటికీ తుగ్లక్ చర్యనే. కాకతీయ తోరణం, చార్మినార్ రాజరికపు గుర్తులైతే మరి భారత జాతీయ చిహ్నంగా పెట్టుకున్న నాలుగు సింహాలు, అశోకచక్రం దేనికి గుర్తో కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలి. ఏ దేశమైనా, ఏ రాష్ట్రమైనా చారిత్రక, సాంస్కృతిక, సామాజిక నేపథ్యాన్ని ప్రతిబింబించే విధంగానే చిహ్నాలు పెట్టుకుంటాయనే ఇంగితం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు లేకపోవడం దురదృష్టకరం.

ఫ్యూడల్ భావాలను తొలగించుకోండి!

బుద్ధా మురళి

అప్పట్లో ఓ సైనికాధికారి ఉండేవాడు. సైనికులు ఖాళీగా ఉండటం ఆ అధికారికి అస్సలు నచ్చదు. ఒకసారి ఇద్దరు సైనికులు ముచ్చటించుకోవడాన్ని ఆయన గమనించారు. వెంటనే వారి వద్దకు వెళ్లి 'ఏం చేస్తున్నారు' అని అడిగారు. తెలుగువారైన ఆ ఇద్దరు సైనికులు తెలివిగా 'వీ ఆర్ డూయింగ్ బాతాఖానీ' అని గంభీరంగా బదులిచ్చారు. బాతాఖానీ కూడా ఓ పనేనని అనుకున్న ఆ అధికారి.. 'వెరీ గుడ్. ఇలా ఏదో ఒక పని చేస్తూ ఉండాలి' అని వారిని అభినందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరును చూస్తుంటే ఎప్పుడో చదివిన ఈ విషయం గుర్తుకువచ్చింది. ఆ సైనికుల బాతాఖానీ పనికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పనికి సరిగ్గా సరిపోయింది.

మార్పు.. మార్పు అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకులు అసలు ఇప్పుడు ఏం చేస్తున్నారు? రాష్ట్రంలో ఏమైనా మార్పు తీసుకొచ్చారా? ప్రజల జీవితాలను మార్చారా? ఇప్పటి వరకు కాంగ్రెస్ చేసిన అతిపెద్ద మౌలిక మార్పు ఏదైనా ఉందంటే.. టీఎస్‌కు బదులు టీజీ అని మార్చడమే. దీన్నే ఘన విజయంగా ఆ పార్టీ నాయకులు చెప్పుకొంటున్నారు. ఇలా ఒక అక్షరాన్ని మార్చడం వల్ల ఎంత మందికి ఉపాధి లభించింది? రాష్ట్ర ఆదాయం ఎంత పెరిగింది?

ప్రధాని మోదీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏ ఉద్దేశంతో పెద్దన్న అని సంబోధించారో తెలియదు గానీ ఇలా పేర్లు మార్చడం, చిహ్నాలను తొలగించడంలో మాత్రం రేవంత్‌రెడ్డి తన పెద్దన్నను అనుసరిస్తున్నారు. కాకతీయ తోరణం, చార్మినార్‌లో రేవంత్‌రెడ్డికి రాచరిక చిహ్నాలు కనిపిస్తున్నాయట. అందుకే రాష్ట్ర చిహ్నంలో ఇకపై రాచరిక గుర్తులేవీ ఉండవని ఆయన ప్రకటించారు. రాచరిక చిహ్నాలను తొలగిస్తున్నట్టు చెప్పూనే ఆ చిహ్నాల ప్రస్తావన ఉన్న అందెశ్రీ పాటను రాష్ట్ర గీతంగా ఎంపిక చేయడం విడ్డూరం. అయితే ఐదేండ్లకోసారి ఎన్నికలు జరుగుతాయి, ప్రభుత్వాలూ మారుతుంటాయి. ఇలా ప్రభుత్వాలు మారిన ప్రతిసారి చిహ్నాలు మారుస్తారా?

వందల ఏండ్ల పాటు ముస్లిం పాలకులు మన దేశాన్ని పాలించారు. దేశ రాజధానిలోని రోడ్లకు వారి పేర్లు ఉండటం సహజం. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లిం రాజుల పేర్లతో ఉన్న రోడ్లకు కొత్త పేర్లు పెట్టింది. దీని ద్వారా బీజేపీ రాజకీయ ప్రయోజనాన్ని ఆశించింది. ఆ మేరకు బీజేపీ వ్యూహం ఫలించింది కూడా. ముస్లిం ఓట్లపై ఆ పార్టీ పెద్దగా ఆశలు పెట్టుకోలేదు. హిందుత్వ పేరుతో హిందూ ఓటర్లు ఏకం కావాలనేది బీజేపీ లక్ష్యం. పేర్ల మార్పు కూడా అందులో భాగమే. అయితే పేర్ల మార్పు ద్వారా కాంగ్రెస్ ఆశిస్తున్న ప్రయోజనం ఏమిటి? కేసీఆర్ పేరు ఉండవద్దని కాంగ్రెస్ కోరుకుంటున్నదా?

నిజానికి వీటిని కాంగ్రెస్ నిర్ణయాలని అనడం కన్నా రేవంత్‌రెడ్డి నిర్ణయాలని అనడం సబబు. అధిష్ఠానం వద్ద రేవంత్‌రెడ్డికి పలుకుబడి ఉండటం వల్ల మంత్రులు, ఆ పార్టీ నాయకులు ఆయన నిర్ణయాన్ని ప్రశ్నించలేరు, వ్యతిరేకించలేరు.

బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగానికే ఎసరు పెడుతుందని కాంగ్రెస్ ఆరోపిస్తున్నది. రాజ్యాంగాన్నే మార్చాలని అనుకున్నప్పుడు జాతీయ గీతం, జాతీయ పతాకాన్ని మార్చకుండా ఉంటారా? జాతీయ పతాకం కాంగ్రెస్ జెండాను పోలి ఉంటుంది. దాన్ని మార్చాలనే డిమాండ్ గతంలో చాలాసార్లు వినిపించింది. బ్రిటిష్ రాజరికాన్ని పొగుడుతూ రవీంద్